APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్
# వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 44 | జూలై 06 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## టెహ్రాన్‌లో అలీ ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం..

టెహ్రాన్ : ఇరాన్‌ను సుదీర్ఘకాలం (1989 నుంచి 2026 వరకు) పరిపాలించిన సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తీవ్ర భావోద్వేగాల మధ్య ప్రారంభమయ్యాయి. ఇవాళ (ఆదివారం) టెహ్రాన్‌లోని ప్రసిద్ధ 'ఇమామ్ ఖొమేనీ గ్రాండ్ మొసల్లా' మతపరమైన కాంప్లెక్స్‌లో నిర్వహించిన అధికారిక అంత్యక్రియల ప్రార్థనలకు లక్షలాది మంది ప్రజలు, ప్రముఖులు హాజరయ్యారు. అయితే, ఈ ప్రార్థనల్లో అలీ ఖమేనీ వారసుడు, ఇరాన్ ప్రస్తుత సుప్రీం లీడర్ అయిన మొజ్తబా ఖమేనీ ఎక్కడా కనిపించలేదు. అంత్యక్రియల ప్రార్థన సమయంలో అలీ ఖమేనీ ముగ్గురు కుమారులు.. ముస్తఫా, మసౌద్, మేసమ్ ఖమేనీ తమ తండ్రి శవపేటిక వెనుక నిలబడి అంజలి ఘటించారు. ఇరాన్ జాతీయ జెండాతో కప్పిన అలీ ఖమేనీ శవపేటికపై ఆయన సాంప్రదాయ నల్లటి తలపాగాను ఉంచారు. ఫిబ్రవరిలో జరిగిన వైమానిక దాడుల్లో ఖమేనీతో పాటు మరణించిన ఆయన కుమార్తె బుష్రా, కోడలు, అల్లుడు, 14 నెలల వయసున్న మనవరాలి శవపేటికలను కూడా పక్కపక్కనే ఉంచారు. ప్రార్థనల సమయంలో ఖమేనీ కుమారుడు మసౌద్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు.

## ట్రంప్ మెమ్ కాయిన్ విలువ భారీ పతనం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో మార్కెట్లోకి వచ్చిన 'మి=ఖఫీ' మెమ్‌కాయిన్ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ట్రంప్‌ను నమ్మి ఈ కాయిన్‌లో పెట్టుబడులు పెట్టిన సుమారు పది లక్షల మంది ఇన్వెస్టర్లు కోట్లాది డాలర్లను నష్టపోయారు. అయితే, దీనికి భిన్నంగా ట్రంప్ మాత్రం ఈ ప్రాజెక్టు ద్వారా భారీగా లాభపడ్డారు. బ్లాక్‌చెయిన్ అనలిటిక్స్ సంస్థ 'నాన్సెన్' విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, జూన్ చివరి నాటికి దాదాపు 9,88,905 క్రిప్టో వాలెట్లు నష్టాల్లో ఉన్నాయి. అంటే, ఈ కాయిన్ కొనుగోలు చేసిన వారిలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు నష్టపోయినట్లే.

97శాతం పతనం: జనవరి 2025లో లాంచ్ అయినప్పుడు ఈ టోకెన్ ధర గరిష్టంగా 75.35 డాలర్లు ఉండేది. కానీ, ఇప్పుడు అది 1.76 డాలర్లకు పడిపోయింది. 3.8 బిలియన్ డాలర్ల నష్టం: ఇన్వెస్టర్లు అందరూ కలిపి సుమారు 3.81 బిలియన్ డాలర్ల మేర నష్టపోయారు.

# పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరించం




కుప్పం : త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లోనూ గెలవాల్సిందే అని పార్టీ శ్రేణులకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో కూటమే గెలువబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వరుసగా మూడో రోజు సీఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కుప్పం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. తెలుగుదేశం కార్యకర్తలు, నేతలకు సమాజంలో మంచి పేరు, గుర్తింపు ఉంటుందని అన్నారు. చెడ్డ పేరు తెచ్చుకునేలా ఏ ఒక్క నేత, కార్యకర్త వ్యవహరించకూడదని సూచించారు. పనితీరు ఆధారంగానే పదవులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పదవుల నియామకాల్లో ఎలాంటి మొహమాటాలు ఉండవని కుండబద్దలు కొట్టారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించబోమని అన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా నిఖార్సైన కార్యకర్తలను గౌరవించాలని సూచించారు. బూత్ స్థాయి మొదలుకుని ఏ పదవికైనా కార్యకర్తల ఆమోదం ఉండాల్సిందేనని తెగేసి చెప్పారు. 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి తీరుతామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. గతం కంటే మెజార్టీ పెరిగేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తల ఆర్థిక సాధికారత కోసం పార్టీ పరంగా కృషి చేస్తున్నామని వివరించారు. ఇంటికో పారిశ్రామికవేత్త విధానాన్ని అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. దీన్ని ప్రజలతో పాటు.. పార్టీ కార్యకర్తలు కూడా అందిపుచ్చుకోవాల్సి ఉందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సక్రమంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. అందరి ఆమోదంతో కుప్పంలో సమన్వయ కమిటీ వేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పై స్థాయిలోనే కాదు... క్షేత్ర స్థాయిలో కూడా పొలిటికల్ గవర్నెన్స్ ఉండాలన్నారు. సమస్యల పరిష్కారం విషయంలో పోలీసులు, అధికారులతో పార్టీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలోని వాస్తవాలను ప్రభుత్వ, పోలీసు అధికారులకు వివరించి సమస్యలను పరిష్కరించేలా చూడాలని అన్నారు. పేదల పక్షాన నిలిచే టీడీపీ నేతలు, కార్యకర్తలకు అధికారులు, పోలీసులు కూడా సహకరించాలని సూచించారు. మంచికి అండగా నిలిచే టీడీపీ నేతలు, కార్యకర్తలను ప్రభుత్వ యంత్రాంగం గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజలతో అనుసంధానమై ప్రభుత్వ పథకాల అమలును కార్యకర్తలు, నేతలు పరిశీలించాలని సూచించారు. పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు, జాప్యం జరిగితే వాటిని సరిచేసే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఛారిటీ చేద్దాం... పార్టీ ద్వారా రాజకీయమే చేద్దాం అని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. కుప్పం నియోజకవర్గంలో ఎవరైనా రౌడీయిజం చేయాలనుకుంటే కుదరదని అన్నారు. 2019-24 మధ్య కాలం రాష్ట్రానికి ఓ పీడ కల అని అభివర్ణించారు. కుప్పం నియోజకవర్గంలో కూడా ప్రశాంతత చెడగొట్టాలని నాటి పాలకులు ప్రయత్నించారని వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ఈ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, కుప్పం నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. కుప్పం పర్యటనలో భాగంగా రైతులు, పీ4 లబ్ధిదారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశం అయ్యారు.

## 'అయోధ్య ట్రైలర్ మాత్రమే
### కాశీ, మథుర దోపిడీపై భయమేస్తోంది'.. ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర విమర్శలు!



ముంబై : అయోధ్య రామాలయ విరాళాల చోరీ వ్యవహారంపై శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముంబైలోని దాదర్‌లో నిర్వహించిన 'రామరక్ష' ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన మద్దతుదారులతో కలిసి హనుమాన్ స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 'అయోధ్య అనేది కేవలం ఒక ట్రైలర్ మాత్రమే, అసలు సినిమా ముందుంది.. కాశీ, మథుర కడతాం అని కొందరు చెబుతున్నారు. కానీ అయోధ్యలోనే ఇంత పెద్ద ఎత్తున విరాళాల దోపిడీ జరిగితే.. రేపు కాశీ, మథురలో జరిగే దోపిడీ గురించి నాకు భయమేస్తోంది' అని ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. హిందువులను దోచుకునేవారే ఇప్పుడు అధికారంలో ఉండటం దురదృష్టకరమన్నారు. ప్రధాని మోదీని ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. తమ పార్టీ మద్దతు, కష్టార్జితంతోనే మోదీ ప్రధాని అయ్యారని, అలాంటిది ఇప్పుడు ఆయనే హిందుత్వాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తమకు బీజేపీ మార్కు హిందుత్వం కాకుండా, స్వచ్ఛమైన హిందుత్వం కావాలని పిలుపునిచ్చారు. రామాలయంలో విరాళాలు దొంగిలించిన వారికి శ్రీరాముడి పేరెత్తే అర్హతే లేదని దుయ్యబట్టారు. హిందువులు వెర్రివాళ్లు కాదని, రాముడి సొమ్మును లూటీ చేసిన వారిని క్షమించరని స్పష్టం చేశారు. భగవాన్ శ్రీరాముడిని కాపాడుకోవడానికి హిందువులంతా కలిసి రావాలని ఉద్ధవ్ ఠాక్రే పిలుపునిచ్చారు.

## 'అయోధ్య' పాకులాట: పరువు పోయాక.. ప్రతిష్ఠ కోసం




ఉత్తరప్రదేశ్‌లోని ప్రపంచ ప్రఖ్యాత అయోధ్య రామమందిరానికి భక్తులు సమర్పించిన కోట్ల రూపాయల విరాళాలు, నగదు, నగలు వంటివి వీటిని లెక్కించేందుకు వచ్చిన సిబ్బంది దోచుకున్నవిషయం తెలిసిందే. ఈ వ్యవహారం వాల్ స్ట్రీట్ వంటి అమెరికా జర్నల్‌లోనూ ప్రముఖంగా వచ్చింది. ఇక, నిన్న మొన్నటి వరకు మౌనంగా ఉన్న ఆర్ ఎస్ ఎస్ సైతం దీనిపై ఘాటుగా స్పందిం చింది. ఇక, యూపీ ప్రధాన ప్రతిపక్షం సమాజ్‌వాదీ సహా.. జాతీయ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లు ఈ వ్యవహారాన్ని ఊరూ వాడా ప్రచారం చేశాయి. మొత్తంగా రామయ్య మాట ఎలా ఉన్నా.. యూపీ సర్కారు పరువు, ఆలయ ట్రస్టు పరువు మర్యాదలు రోడ్డు పడ్డాయి. కాగా.. ఇప్పటికీ.. ప్రధాన నిందితుల నుంచి సొమ్మును రికవరీ చేయకపోవడం, ఉద్దేశ పూర్వకంగానే మాస్టర్ మైండ్స్‌ను దాస్తు న్న ఆరోపణలు కూడా రావడం గమనార్హం. మరోవైపు దర్యాప్తునుముమ్మరం చేశామని సీఎం యోగి ఆదిత్యనాథ్ చెబుతున్నా.. ఈ వ్యవహారంపై వస్తున్న విమర్శలు మాత్రం ఆగడం లేదు. ఇదిలావుంటే.. ఈ కేసును రేపో మాపో సుప్రీంకోర్టు విచారణకు తీసుకోనుంది. దీంతో అలెర్ట్ అయిన రామజన్మభూమి ట్రస్టు.. చేతులుకాలిన తర్వాత..ఆకులు పట్టుకున్న చందంగా.. చర్యలు చేపట్టింది. ఇక నుంచి విరాళాల లెక్కింపును కఠినతరం చేస్తున్నామని.. అడుగడుగునా పారదర్శకతకు పెద్దపీట వేస్తామని చెప్పడం గమనార్హం. విరాళాలు లెక్కించేందుకు వినియోగించే ఉద్యోగుల మొబైల్ ఫోన్లు, కెమెరాలను లోపలికి అనుమతించరు. విరాళాల లెక్కింపునకు వచ్చే వారికి జేబులు లేని దుస్తులు ఇవ్వనున్నారు. లేదా సొంతంగా తెచ్చుకునేందుకు అనుమతి ఇస్తారు. ఎక్కువ భాగం.. పంచెలతోనే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తారు. కాదంటే.. నీలం రంగు యూనిఫాంను అందిస్తారు. హుండీ లెక్కింపు హాలులోకి సిబ్బంది ప్రవేశించడానికి ముందు వారిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. సొంతగా సొమ్ములు తెచ్చుకునేందుకు కూడా అనుమతించరు. ఒక్కమాటలో చెప్పాలంటే.. ఉత్తచేతులతో వచ్చి.. ఉత్త చేతులతోనేబయటకు వెళ్లాల్సి ఉంటుంది. ఆమేరకు రెండు సార్లు తనిఖీలు చేస్తారు. విరాళాలను ఇప్పటి వరకు బల్లలపై పోసి లెక్కించే విధానం ఉంది. దీనిని ఆపేయనున్నారు. విరాళాల సొమ్మును.. ఒక్కొక్క బల్లపై కాకుండా.. పూర్తిగా నేలపైనే పోసి లెక్కించనున్నారు. తద్వారా.. దుస్తుల్లో సొమ్మును దాచి అపహరించే విధానానికి స్వస్తి చెప్పనున్నారు. సీసీ కెమెరాలను తక్షణ మార్పులకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. అంటే.. మొబైల్ సీసీకెమెరాలను ఏర్పాటు చేస్తారు. వీటిని సిబ్బంది విరాళాలు లెక్కించే సమయంలో పర్యవేక్షించేందుకు సిబ్బందిని నియమించనున్నారు. కొసమెరుపు ఏంటంటే.. తిరుమల శ్రీవారి హుండీ ఆదాయాన్ని లెక్కించే విధానంపై అధ్యయనం చేసేందుకు అయోధ్య రామజన్మభూమి ట్రస్టు కొందరిని పంపించనున్నట్టు ప్రకటించింది. తిరుమలలో జరుగుతున్న విధానాన్ని అధ్యయనం చేసి.. పక్కా ఏర్పాట్లు, భద్రతపై అవగాహన పెంచుకోనున్నారు. దీనినే అయోధ్యంలోనూ వినియోగించాలని భావిస్తున్నట్టు చెబుతున్నారు.

## పాదాలపై మేకులు కొట్టారు
### సాయికృష్ణ తల్లి సంచలన వ్యాఖ్యలు



విజయవాడ కృష్ణలంకకు చెందిన సాయికృష్ణ(28) అదృశ్యం కేసు అనేక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో అప్పటి సీఐ నాగరాజును అరెస్టు చేసి.. రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టారు. ఇక, ఈ కేసులో సంబంధం ఉందని భావిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు కానిస్టేబుళ్లను కూడా అరెస్టు చేశారు. ఇక, తాజాగా ఈ కేసు విచారణకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. మెజిస్టీరియల్ విచారణ చేపట్టారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ సబ్ కలెక్టర్ ఆఫీసులో ఈ విచారణ జరిగింది. అనేక ప్రజాసంఘాలు, పార్టీలకు చెందిన నాయకులు సహా.. సాయికృష్ణ కుటుంబ సభ్యులు ఈ విచారణకు హాజరయ్యారు. వీరిలో సాయికృష్ణ తల్లి విజయలక్ష్మిని సబ్ కలెక్టర్ విడిగా విచారించారు. ఆమె నుంచి పలు ఆధారాలను, వాంగ్మూలాన్ని కూడా సేకరించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడిని మార్కాపురంలో అరెస్టు చేసిన తర్వాత.. కృష్ణ పోలీసులకు అప్పగించారని... తర్వాత.. తీవ్రంగా హింసించారని ఆమె తెలిపారు. పాదాలపై మేకులు కొట్టి రక్తం వచ్చాక.. దానిని చూసి పోలీసులు ముఖ్యంగా సీఐ ఆనందించాడని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమారుడు ఏం తప్పుచేశాడని ఇంతగా శిక్షించారని ఆమె ప్రశ్నించారు. తన కుమారుడిని తనకు అప్పగించాలని.. లేకపో తే ఆత్మహత్య చేసుకుంటానని విజయలక్ష్మి హెచ్చరించారు. నాగరాజు లాంటి వ్యక్తులు సమాజానికి శాపమని ఆమె పేర్కొన్నా రు. ఇలాంటి వారిని క్షమించరాదని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణలంక పోలీసు స్టేషన్ టెర్రస్‌పై లభించిన ఎముకలు, రక్తం నమూనాలతో కూడిన లాఠీ వంటివాటిపై సబ్ కలెక్టర్ ప్రశ్నించినప్పుడు.. అది తన కుమారుడిదేనని గ్యారెంటీ ఏంటని ఆమె ప్రశ్నించారు. నాగరాజు వంటి వారు ఇంకెంతమందిని చంపారో తెలియాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో తనకు న్యాయం చేయకపోతే.. నిరాహార దీక్షకు దిగి.. ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. తన కుమారుడిని అన్యాయంగా బలితీసుకున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాగా.. ఈ సమయంలో ఆమె రోదనలతో సబ్ కలెక్టర్ కార్యాలయం దద్దరిల్లింది. ఆమెను ఓదార్చేందుకు సబ్ కలెక్టర్ తన సీటులోంచి లేచి.. ఆమెను పట్టుకుని ఓదార్చేందుకు ప్రయత్నించారు. న్యాయం జరుగుతుందని.. ఈ కేసును ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని, అందుకే మెజిస్టీరియల్ విచారణను కూడాచేపట్టామని వివరించారు. కాగా.. మొత్తం 200 మందికిపైగా ఈ విచారణలో పాల్గొని తమ వద్ద ఉన్న ఆధారాలను సమర్పించారు.

## ప్రధాని మోదీపై పాక్ మంత్రి విద్వేషపూరిత వ్యాఖ్యలు




ప్రధాని నరేంద్ర మోదీకి సీషెల్స్ ద్వీపదేశం ఇచ్చిన పురస్కారంపై అక్కసు వెళ్లగక్కిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్‌కు భారత్ ఘాటు కౌంటర్ ఇచ్చింది. ఆయనకు మతిస్థిమితం లేదని, అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని పేర్కొంది. ఇటీవల సీషెల్స్‌లో పర్యటించిన ప్రధాని మోదీని ఆ దేశం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారంతో సత్కరించింది. ఈ సత్కారంపై పాక్ రక్షణ మంత్రి సోషల్ మీడియా వేదికగా అక్కసు వెళ్లగక్కారు. అది కావాలని ఇప్పించుకున్న అవార్డు అని ఆరోపించారు. ఈ అవార్డును మోదీ పర్యటన కోసమే ప్రత్యేకంగా రూపొందించారని, ప్రశంసాపత్రం కృత్రిమ మేధ సాయంతో తయారు చేసినట్లు కనిపిస్తోందని ఖవాజా ఆసిఫ్ సామాజిక మాధ్యమంలో వ్యాఖ్యానించారు. ఆసిఫ్ వ్యాఖ్యలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. 'ఖవాజా ఆసిఫ్ మానసిక సమస్యలతో బాధపడుతున్నారనే విషయం అందరికీ తెలిసిందే. అలాంటి వ్యక్తికి రక్షణ శాఖ వంటి కీలక బాధ్యతలు అప్పగించడం నేటి పాకిస్థాన్ పరిస్థితికి అద్దం పడుతోంది. ఆయనకు అసలు విషయాలపై అవగాహన లేదు. తెలిసీ తెలియక వ్యాఖ్యలు చేస్తున్నారు. ద్వేషం, అసూయతో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు' అని హితవు పలికింది. కాగా, పాక్ మంత్రి ఆరోపణలపై ఇప్పటికే సీషెల్స్ ప్రభుత్వం కూడా వివరణ ఇచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ప్రశంసాపత్రం కేవలం ప్రాథమిక ముసాయిదా మాత్రమేనని, అధికారికంగా అందజేసిన తుది పత్రంలో ఎలాంటి తప్పులూ లేవని స్పష్టం చేసింది. అలాగే ఈ గౌరవాన్ని మోదీ పర్యటనకు ముందే మంత్రివర్గం ఆమోదించిందని వెల్లడించింది.

## ఆల్ ఈజ్ వెల్ "పర్యావరణం కోసం మూడు గంటలు"



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడలో పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ లక్ష్యాలతో పనిచేస్తున్న ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే "పర్యావరణం కోసం మూడు గంటలు" కార్యక్రమంలో భాగంగా, ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కాకినాడ పల్లంరాజు నగర్ లోని అక్షర స్కూల్ రోడ్డులో, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో స్వచ్ఛత సేవ కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మరియు మున్సిపల్ కమిషనర్ ఎమ్ వి వి సత్యనారాయణ సహకారంతో ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థకు కేటాయించబడిన ఈ స్థలంలో పెరిగిన తుప్పలు తొలగించడం, వాలిపోయిన చెట్ల కొమ్మలను ప్రూనింగ్ చేయడం, పరిసరాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ స్థలాన్ని భవిష్యత్తులో మొక్కల పెంపకం కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్న పాలీబ్యాగ్‌లలో ఉన్న మొక్కలను పెద్ద బ్యాగ్‌లకు మార్చడం, వివిధ రకాల మొక్కలను పెంచి కాకినాడ మరియు పరిసర ప్రాంతాలకు సరఫరా చేయడం, అలాగే విద్యార్థులతో సీడ్ బాల్ తయారీ కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యకలాపాలకు ఈ స్థలం ఉపయోగపడనుంది. పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు కూడా ఈ కేంద్రం తోడ్పడనుంది. ఈ కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కిశోర్ కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజకుమార్, కార్యదర్శి టి.వి. వి . ఎస్. ఎన్ రెడ్డి, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, డాక్టర్ రవివర్మ , రాజేంద్ర, శ్రీనివాసు, వెంకటనారాయణ, సీనియర్ సిటిజన్లు కరి నాగభూషణం, కృష్ణారావు , స్వామి తదితరులు పాల్గొన్నారు. సుమారు 30 మంది విద్యార్థులు మరియు స్వచ్ఛంద సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సేవలు అందించారు.


## మారిన దేవారం వచ్చే బస్సు టైమింగ్స్ ప్రయాణికులు గమనించగలరు: తెల్లం శేఖర్.

### ఏపీ ఆదివాసీ జేఏసీ కృషి ఫలితమే బస్సు టైమింగ్స్ మార్పు.



దేవీపట్నం,జూలై 5. జి ఎస్ బి వార్త : దేవారం గ్రామానికి వచ్చే బస్సు టైమింగ్స్ మార్పు చేయడం జరిగిందని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండల పరిధిలోని దేవారం గ్రామానికి గోకవరం ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి వచ్చే బస్సు టైమింగ్స్ ఉదయం 8 గంటలకు దేవారం గ్రామం వచ్చే విధంగాను మరియు సాయంత్రం 5 గంటలకు గోకవరం ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి బస్సు బయలుదేరి విధంగాను మార్పు చేయడం చేయడం వలన విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు మరియు సామాన్య ప్రజలు బస్సు ఎక్కేందుకు అనుకూలంగా ఉంటుందని గత కొంతకాలంగా రంపచోడవరం ఐటీడీఏ పీవో వారికి,పోలవరం జిల్లా కలెక్టర్ వారికి,ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి వారికి,డిఆర్ఓ వారికి మొదలైన అధికారుల దృష్టికి మరియు రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై ఏపీఎస్ఆర్టీసీ గోకవరం డిపో మేనేజర్ స్పందిస్తూ ఈనెల 6వ తేదీన అనగా సోమవారం ఉదయం నుండి దేవారం గ్రామానికి వచ్చే బస్సు టైమింగ్స్ ఉదయం 8 గంటలకు బస్సు వచ్చే విధంగాను మరియు సాయంత్రం 5 గంటలకు గోకవరం ఏపీఎస్ఆర్టీసీ బస్సు డిపో నుండి బస్సు బయలుదేరే విధంగాను మార్పు చేయడం జరిగిందని అధికారికంగా వ్రాతపూర్వకంగా తెలియజేశారు. ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు కృషి ఫలితంగానే దేవారం గ్రామానికి వచ్చే బస్సు టైమింగ్ మార్క్ చేయడం జరిగిందన్నారు. ఈ బస్ టైమింగ్స్ మార్పు చేయడానికి కృషి చేసిన అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కావున విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు,సామాన్య ప్రజలు అందరూ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రసార కార్యదర్శి చవలం విద్యాసాగర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## కామరాజపేటలో సీతారామచంద్రుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం జులై 5 : జి ఎస్ బి వార్త గోకవరంమండలం కామారాజుపేట గ్రామం గోళ్ళ వీధిలో రామాలయం నూతన ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పోలిటి బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మూడువేల మంది భక్తులకు మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. – విగ్రహాల దాత: జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ ఈ కార్యక్రమంలోసర్పంచ్ అడపా వెంకట్రావు, సొసైటీ చైర్మన్ పీర్ల వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ అడపా బంగారు బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కటారి అంజనీ కుమార్ఆలయ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు నడిమింటి రమణ, బత్తి శ్రీను, మాసిబోయిన రంగా, శ్రీగాకొల్లు శేషు బాబు, మాసిబోయిన కృష్ణ, మైలవరపు రఘు, యర్ర శ్రీను, పాశం శ్రీను, బి కన్నాబాబు, కాలిన వాసు, యాదల అప్పన్న, గోళ్ళ పండు, గోళ్ళ వెంకటేశ్వర రావు, విరమళ్ళ బాలు, మచర్ల బాబీ తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



రాజమండ్రిజూలై 5 జి ఎస్ బి వార్త : రాజమహేంద్రవరంలో జీవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జగ్గంపేట శాసనసభ్యులు, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు గౌరవనీయులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ గారి ధర్మపత్ని లక్ష్మీదేవి గారు పాల్గొని ప్రారంభోత్సవం చేసి ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాకినాడ జిల్లా కుమ్మరి శాలివాహన కమిటీ రద్దు..



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఆదివారం కాకినాడ జగన్నాధపురం, కుమ్మర శాలివాహన కమ్యూనిటీ భవనం నందు సంఘ సమావేశం నిర్వహించారు. మాజీ అధ్యక్షులు పసలపూడి ప్రసాదరావు, గౌరవ మాజీ అధ్యక్షులు వెల్ల పాపారావు, శాలివాన కార్పొరేషన్ డైరెక్టర్ బీమా బత్తుల సత్యనారాయణ, టి ళ్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అడ్వకేట్ కె చంద్రశేఖర్, తిల్లపూడి విశ్వనాథం, దాలిపర్తి ప్రకాశరావు , పెనుమర్తి నారాయణ, దా లిపర్తి శ్రీనివాసరావు, అమలాపురం సత్యనారాయణ, అప్పారావు, ఏ.దుర్గా ప్రసాద్ , కే బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానములు చేశారు . ప్రస్తుత జిల్లా కమిటీ కాల వ్యవధి ముగిసినందున జిల్లా కమిటీ నీ రదుపరచి ఏకగ్రీవ ము గా తీర్మానశీ చేశారు. జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకొనుటకు ఎన్నికలు నిర్వహించుకొనుటకుగాను ఎన్నికల అధికారిగా భీమాబత్తుల సత్యనారాయణ ని నియమించి తీర్మానం చేశారు . జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించడానికి ది. 26.. 07.. 2026 ఉదయం 10.. 00 నిం. లు నుండి ఆరోజు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు, ప్రమాణ స్వీకారము లు పూర్తి కా బడే వరకు సభ నిర్వహించాలని నిర్ణయంతీసుకున్నట్టు తెలిపారు.

## వారాహి గుప్తనవరాత్రి వేడుకలకు అంకురార్పణ



పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్డులో గల మణికంఠ స్వామి దేవస్థానంలో కొలువైన వారాహి అమ్మవారికి పంచమి తిథి సందర్భముగా భక్తుల ఆధ్వర్యంలో విశేషమైన అభిషేకాలు పూజలు ఆలయ అర్చకులు నారాయణ నంబూద్రి ధీరజ్ పాండే శుక్ల నిర్వహించారు. జులై 15 నుండి 23 వరకు ఆషాడ మాసం వారాహి అమ్మవారికి ప్రీతికరమైన గుప్త నవరాత్రి వేడుకలకు మణికంఠ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సమక్షంలో ఉదయం 6:55 నిమిషములకు పందిరి రాట వేదమంత్రాలు నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ద్వారంపూడి యువ రాజారెడ్డి మాట్లాడుతూ శీఘ్ర దేవత లక్ష్మీ స్వరూపిణి శ్రీ వజ్రవారాహి అమ్మవారికి ఆషాడ మాసంలో పాడ్యమి నుండి దశమి వరకు విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వారాహి అమ్మవారి మాల ధరించాలనుకున్న భక్తులు ఆలయ వద్ద సంప్రదించవచ్చని నవరాత్రులలో అమ్మవారికి భక్తుల గోత్రనామాలపై 300 రూపాయల రుసుముతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చేయించుకునే భక్తులు మాల వేసుకునే భక్తులు ఆలయం వద్ద సంప్రదించవలసిన తెలిపారు. నవరాత్రులలో హేమలత మిత్ర బృందం చే ప్రతిరోజు అమ్మవారి పారాయణ కార్యక్రమం జరుపబడునని చండీ, వారాహి హోమము మహా కుంభాభిషేకము, పుష్పాభిషేకము, నక్షత్ర హారతులు, సామూహిక కుంకుమార్చన, మహా అన్నదాన కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి, కార్యదర్శి రాజారెడ్డి, కోశాధికారి డి ఆర్ కె రెడ్డి, సభ్యులు మోహన రెడ్డి, సిద్ధార్థ సత్తిరెడ్డి, ద్వారంపూడి బాల వెంకట సత్యనారాయణ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## అమ్మణమ్మ ప్రజలకు కొత్త బోరు ఏర్పాటు...



సామర్లకోట, జూలై 5, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణం లోని అమ్మనమ్మ అపార్ట్మెంట్ కి చెందిన త్రాగునీరు అందించే ప్రధాన సబ్మెర్సిబుల్ పంపు కాలిపోవడం వలన నీటి సరఫరా ఆగిపోయి రెండు రోజులుగా అపార్ట్మెంట్ వాసులు నీరు లేక చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని కాలనీవాసులు తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్థానిక మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా కమిషనర్ స్పందించి తక్షణం కొత్త మోటర్ వేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. కాగా బడుగు శ్రీకాంత్ దగ్గర ఉండి కొత్త మోటారు ఏర్పాటు చేసి కాలనీ వాసులకు త్రాగునీటి పునరుద్ధరణను జరిపించి నందుకు ప్రజలు కమిషనర్ కు శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ సందర్భంగా తెదేపా నాయకులు న్యాయవాది కొర్లమండ వెంకటేశ్వరరావు కొత్త బోరుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

## రామాలయం మైక్ సెట్‌కు కంబాల విరాళం



గోకవరం జులై 05: జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా, అడ్డతీగల మండలం నూకరాయి గ్రామంలోని శ్రీ రామాలయానికి మైక్ సెట్ కొనుగోలు చేయడానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ. 27,500 విరాళాన్ని ఆదివారం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆ గ్రామ గిరిజనులకు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన గిరిజన భక్తులు తమ గ్రామంలోని రామాలయానికి మైక్ సెట్ ఏర్పాటు చేయాలని కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు. స్పందించిన ఆయన మైక్ సెట్ కొనుగోలుకు విరాళం అందించారు. ఆయన అందించిన విరాళంతో గ్రామ గిరిజనులు నూతన మైక్ సెట్‌ను కొనుగోలు చేశారు. అనంతరం ఆ మైక్ సెట్‌ను కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కంబాల శ్రీనివాసరావు అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామ గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం...



సామర్లకోట, జూలై 5, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలోని భీమవరం కొత్తపేటలో ఆదివారం ఉదయం సుమారు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమై భాధితునికి తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ఇంటిలో నివసిస్తున్న నాగళ్ళ కాంతం, చీలి చిన్నతల్లి కుటుంబాలకు చెందిన ఇంటి సామగ్రితో పాటు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పెన్షన్ సంబంధిత పత్రాలు, ఇతర ముఖ్యమైన ధ్రువపత్రాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అనంతరం పెద్దాపురం అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం బాధిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపవరపు కుమార్ (కేకే), గోర్తి సత్యనారాయణ, గంధం చిన్నబ్బాయి, చెవ్వేటి కొండలరావు, స్థానిక పెద్దలు, యువకులు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, కోల్పోయిన ముఖ్యమైన పత్రాలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## సత్యదేవునికి ఘనంగా రధసేవ



అన్నవరం,(జి యస్ బి వార్త),జులై - 5. : కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరిపై సత్యదేవునికి ప్రాకార రధసేవ ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు స్వామివారికి ఆలయ ప్రాకార రధసేవ ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అర్చకులు స్వామి, అమ్మవారిని ప్రత్యేక పుష్పాలు ఆభరణములు అలంకరించి రధంపై ఆశీనులు గావించి, ప్రత్యేక పూజల అనంతరం చతుర్వేధ పారాయణ, మంగళ వాయిధ్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ప్రదక్షిణ గావించి, రధసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ పెండ్యాల భాస్కర్, అర్చకులు, వేధపండితులు, వ్రతపురోహితులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తి మూడు గేదెలు మృతి

సామర్లకోట, జూలై 5, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో విద్యుత్ షాక్ తో మూడు గేదులు మృతి చెందాయి. ఆదివారం సాయంత్రం జరిగిన ప్రమాదంపై స్థానిక పోలీసులు ప్రమాద స్థలంలో పరిశీలన చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకునీ పరిస్థితిని పరిశీలించారు. మృతి చెందిన గేదెలు కడియం సుబ్బారావు కు చెందినవిగా గుర్తించారు. అయితే విద్యుత్ వైర్లు తెగి కిందపడి వుండడం వలనే ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా ప్రమాధానికి గల ఇతర కారణాలు, దానికి యజమానికి జరిగిన నష్టం పై అధికారులు అంచనాలు తెలుసుకుంటున్నారు.



## 2వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ లో వేళంగి విద్యార్థుల ప్రతిభ



కరప (జిఎస్ బి వార్త) కాకినాడలో నిర్వహించిన 2వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన కరాటే విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో కరప మండలం వేళంగి కి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ తో పలు పతకాలు సాధించారు. వై. లిఖిల్ కుమిటీ విభాగంలో స్వర్ణ పతకం, సి. హెచ్. లక్ష్మీకృష్ణ ప్రసాద్ కుమిటీ విభాగంలో రజత పతకం, కటా విభాగంలో కాంస్య పతకం సాధించారు. పి. యస్మిత కుమిటీ విభాగంలో రజత పతకం, కటా విభాగంలో కాంస్య పతకం సాధించింది. పి. రమ్యశ్రీ లక్ష్మీ కుమిటీ కటా విభాగాల్లో కాంస్య పతకాలు సాధించింది. జి. కైలాష్ గౌతమ్ కుమిటీ కటా విభాగాల్లో రజత పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ యు. లోవరాజు తెలిపారు. ఈ సందర్భంగా వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ (VGY) ప్రతినిధులు నక్కిళ్ల వేణుగోపాల్, షేక్ లాలిబాబు, ఎర్ర విక్రమ్ మాట్లాడుతూ విద్యార్థులందరు కరాటే లేదా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అందులోనూ ప్రతి అమ్మాయి కరాటే లేదా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం అత్యంత అవసరమని ఇది కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, ఆత్మరక్షణకు, మానసిక స్థైర్యానికి మరియు భద్రతకు ఒక గొప్ప సాధనంగా పనిచేస్తుందని తెలిపారు. తదనంతరం విజేతలైన విద్యార్థులను, వారి ప్రతిభను అభినందిస్తూ కరాటే మాస్టర్ యు. లోవరాజును ఘనంగా అభినందించారు. ఈ విజయాలు వేళంగి గ్రామానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు రాణించాలని వారు ఆకాంక్షించారు.

## అడ్డతీగల మండలం లో ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ సర్వే 45.76% పూర్తి



అడ్డతీగల,(జిఎస్ బి వార్త)జూలై5: అడ్డతీగల మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ కార్యక్రమంలో ఆదివారం నాటికి 45.76 శాతం సర్వే పూర్తయిందని అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు.ఆదివారం వేటమామిడిలో గల 101,102,పాపంపేట 141, వీరభద్రవరం 99,పెద్దమునకనగెడ్డ 42 పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. జిల్లాలో అడ్డతీగల మండలం సర్వే పురోగతిలో వెనుకబడిన నేపథ్యంలో, బీఎల్‌వోలు మరియు వారి సహాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను వేగవంతంగా నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, వివరాలను డిజిటలైజేషన్ చేయాలని సూచించారు.

## నేడు యధావిధిగా జిల్లాలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

### -1100 టోల్ ఫ్రీ నంబర్, మీ సేవ -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు జూలై 06 వ తేదీ సోమవారం జిల్లాలో యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రెస్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారించే ఉద్దేశంతో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో జూలై 06, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులోను, రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వివేకానంద హాలులోను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయి అన్ని శాఖల అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అదేవిధంగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడానికి వీవవఏశీయిఎ. ఖజూ.్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు తమ అర్జీలు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నెల గడిచినా విద్యార్థులకు అందని యూనిఫాం, బ్యాగులు, షూస్


### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అసంతృప్తి:సుంకర వీరబాబు.



గోకవరం: జూలై 5 జి ఎస్ బి వార్త : ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై దాదాపు నెల రోజులు గడుస్తున్నప్పటికీ, విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన యూనిఫాంలు, స్కూల్ బ్యాగులు, షూస్ ఇంకా పూర్తిస్థాయిలో అందకపోవడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేస్తామని ప్రకటించినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ పంపిణీ పూర్తికాలేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులు పాత యూనిఫాంలు, పాడైన బ్యాగులు, షూస్‌తోనే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ విషయంపై రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన ప్రాథమిక సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫాంలు, బ్యాగులు, షూస్ అందకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న యూనిఫాంలు, బ్యాగులు, షూస్ పంపిణీ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల చదువుకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను తక్షణమే కల్పించాలని ఆయన కోరారు.

## బాబూ రావు సేవలు ప్రశంసనీయం

### కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా శివరామకృష్ణ



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సహాయ కార్య నిర్వాహక సమాచార ఇంజనీరు సి.బాబూరావు అందించిన సేవలు అభినందనీయమని కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో అత్యంత నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన అధికారిగా, అందరి మన్ననలు పొందుతూ 33 సంవత్సరాలుగా విశేష సేవలు అందించి, ఎప్పుడు చిరునవ్వుతో అందర్నీ ఆప్యాయంగా పలంకరించడం కొందరికి చెల్లుతుందని ఆయన అన్నారు. పదవీ విరమణ ఆత్మీయ సభ కాకినాడలోని వెంకీ రెసిడెన్సి లో ఘనంగా జరిగింది. కాకినాడ ఆర్డిఓ మల్లి బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. పలువురు అధికారులు,జర్నలిస్టులు కుటుంబ సభ్యులు బాబురావును అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే బాబూరావు సేవలను ప్రత్యేకంగా కొనియాడుతూ సమాచార శాఖ జోన్-2 జాయింట్ డైరక్టర్ పి.తిమ్మప్ప ప్రత్యేకంగా అభినందించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో మూడు దశాబ్దాల పాటు అంకిత బావంతో సేవలందించిన బాబూరావు 1994లో విజయవాడలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1998 లో సహాయ సమాచార ఇంజనీర్ పదోన్నతి పొంది కాకినాడ, రాజమండ్రికి లలో పనిచేసారు. 2020 లో సహాయ కార్య నిర్వాహక సమాచార ఇంజనీరుగా పదోన్నతిపై ఏలూరులో బాధ్యతలు చేపట్టి, భీమవరం, కాకినాడలలో పనిచేసి, ప్రస్తుతం కాకినాడ జిల్లా డిఐపిఆర్ఓ కార్యాలయంలో మంగళవారం పదవీ విరమణ చేశారు. సమాచార శాఖలో ఆయన చూపిన ప్రతిభను, తోటి ఉద్యోగుల పట్ల ఆయన ఆత్మీయత, అనుబంధాలను సహచర అధికారులు, సిబ్బంది ఈ సందర్భంగా కొనియాడారు. పదవీ విరమణ చేసిన బాబూరావును డిఐపిఆర్ఓ కార్యాలయ అధికారులు సిబ్బంది కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, బొడ్డు వెంకటరమణ, ఉపాధ్యక్షుడు యనమదల రాజేష్ తోపాటు పలువురు జర్నలిస్టులు ఆయనను ఘనంగా సన్మానించి, రిటైర్మెంట్ అనంతర జీవితం శాంతి, సౌఖ్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## సంక్షేమ బోర్డు సెస్ నిధులు కార్మికులకే ఖర్చు చేయాలి.

### ఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు



కాకినాడ, జూలై 5(జిఎస్ బి వార్త): కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధ) సంఘం విస్తృత స్థాయి సమావేశం కాకినాడలోని స్థానిక ఎస్ అచ్చుతాపురంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు టి అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధు, ఏఐటీయూసీ , కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్'లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని పథకాలు పెంచి మంజూరు చేయాలని ది కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన ఘనత సంఘానికి ఉందని, గత ప్రభుత్వం ఈ పథకాల అమలు చేయలేకపోవడం వల్ల కార్మికులు ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్షేమ బోర్డుకి జమ చేస్తామన్న కోటి రూపాయల వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ బోర్డులో ఉన్న అన్ని పథకాలు పూర్తి స్థాయిలో అమలు చెయ్యాలని కోరారు. లేకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని భవన నిర్మాణ కార్మికులు పథకాల అమలు చేయకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార అర్భటాలకి, ప్రచారాలకి సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగిస్తుందని, ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగిస్తే సహించేదే లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ నైపుణ్యాల పేరుట కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డు సెస్ నిధులు వాడుతున్నారని, శిక్షణ నైపుణ్య తరగతులకు యూనియన్లు వ్యతిరేకం కాదని ప్రభుత్వం వీటికి సొంత బడ్జెట్ కేటాయించాలని సంక్షేమ బోర్డు నిధులు వాడకుండా సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని సూచించారు. శిక్షణ నైపుణ్యాల కన్నా ప్రమాద బీమా క్లెయిమ్ భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి భరోసాని ఆ భరోసా కల్పించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి యాక్సిడెంట్ క్లైమ్ ప్రమాద బీమా పథకాన్ని 5 లక్షల రూపాయలు వర్తింప చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం మార్చి ఒకటో తేదీ నుండి మ్యారేజ్ గిఫ్ట్, డెలివరీ, సాధారణ మరణం, మట్టి ఖర్చులు వంటి నాలుగు పథకాలు అమలు చేస్తుందని భవన నిర్మాణ కార్మికుల సద్వినియోగించుకోవాలని నిర్మాణరంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రిలు ఎలక్ట్రీషన్లు, పెయింటర్లో ప్లంబర్లు కార్పెంటర్లో తదితర 36 రంగాల కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యునిగా చేరాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ఎ భవాని, ఎం పద్మ, కృష్ణ, చిన్న, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ అధ్యక్షులు గా చలపతిరావు

పెద్దాపురం, జూలై 5, జి ఎస్ బి వార్త : పెద్దాపురం - సామర్లకోట రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులుగా పాణింగపల్లి వెంకట చలపతిరావు ఎన్నికయ్యారు. 2026-27 సంవత్సరానికి గానూ జరిగిన ఎన్నికలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బండారు ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టలేషన్ అధికారిగా పిడిజి డీవిఆర్ పూష వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నూతనాధ్యక్షులు చలపతి రావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ పెద్దాపురం, సామర్లకోట ను సేవారంగంలో మరింత ప్రజలలోకి తీసుకు వేళతమన్నారు. అలాగే బ్లడ్ బ్యాంక్ అభి వృద్ధికి మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్స్ ను చలపతిరావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.




## కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా బి.పద్మజ భాద్యతలు



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ నూతన డిప్యూటీ డైరెక్టర్ గా నియమితులైన బి.పద్మజ ఆదివారం కాకినాడ డిఐపిఆర్ఓ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఆమె పదోన్నతిపై కాకినాడ జిల్లా డిప్యూటీ డైరక్టర్ గా నియమితులైయ్యారు. ఇప్పటి వరకూ కాకినాడ జిల్లా ఇన్చార్జి డీడీ వ్యవహరించిన సమాచార పౌర సంబంధాల శాఖ జోన్ -2 జాయింట్ డైరెక్టర్ పి.తిమ్మప్ప.. ఆమెకు డిడి చార్జ్ అప్పగించి అభినందనలు తెలియజేశారు. సమాచారశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది డీడీ పద్మజ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం తనకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని డీడీ బి.పద్మజ తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది డీపీ ఆర్ ఓ రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

### జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్వరరావు




రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో ఖరీఫ్ సాగు పరిస్థితులు, మండలాల వారీగా పంటల స్థితిగతులు, వర్షాధార చెరువుల కింద సాగు విస్తీర్ణం, విత్తనాల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఆదివారం కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాలు ఆలస్యమయ్యే లేదా తక్కువగా కురిసే అవకాశాలున్న నేపథ్యంలో రైతులను ముందస్తుగా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాధార చెరువుల కింద సాగు చేసే రైతులకు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించి, అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. మండలాల వారీగా పంటల పరిస్థితిని సమీక్షించిన ఆయన, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, భూగర్భ జలాలు, మత్స్య, పశుసంవర్ధక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి, రైతులు సరైన సాగు నిర్ణయాలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (APCNF) ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహజ వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ బి. తాతారావు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, రైతులు పాల్గొన్నరు

## "మీ సంతృప్తి మా లక్ష్యం - మా సేవలకు మీ ప్రోత్సాహం

### బస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్. మూర్తి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేసి, అందులోని అంశాలను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత 58 సంవత్సరాలుగా APSRTC సంస్థ ప్రయాణికులకు సురక్షితమైన, విశ్వసనీయమైన రవాణా సేవలను అందిస్తూ ప్రజల ఆదరణ పొందుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరిగినప్పటికీ, ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. బస్ స్టేషన్లలో పరిశుభ్రమైన వేచి ఉండే ప్రదేశాలు, సౌకర్యవంతమైన సీటింగ్, ఫ్యాన్లు, లైటింగ్, ఆర్.ఓ. తాగునీటి సదుపాయం, మహిళలు--పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు, ప్రయాణికుల సమాచార కేంద్రం, టికెట్ బుకింగ్ కౌంటర్లు, బస్సుల రాకపోకల సమాచార బోర్డులు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రయాణికులు సేవల్లో ఏవైనా లోపాలు గమనిస్తే బస్ స్టేషన్‌లోని ఫిర్యాదు పుస్తకంలో నమోదు చేయాలని లేదాౌూూ=జ సెంట్రల్ కంప్లైంట్ సెల్ ఫోన్ నంబర్లు 0866 - 2570005 లేదా 149 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే బస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన QR కోడ్ ను స్కాన్ చేసి, IVRS ఫీడ్‌బ్యాక్ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ప్రయాణికులందరూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి, సంస్థ అందిస్తున్న కార్గో సేవలను కూడా వినియోగించుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి మూర్తి ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డిపో మేనేజర్ కె. మాధవ్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం. అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మండపేట (జిఎస్ బి వార్త) భారతీయ జనతా పార్టీ మండపేట రూరల్ మండల సమావేశం ఆదివారం ద్వారపూడి గ్రామంలోని రజకుల కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. మండల బీజేపీ అధ్యక్షుడు పాలిక రమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ బీజేపీ సర్ కన్వీనర్ కె.వి.వి. సాయిరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సాయిరామ్ మాట్లాడుతూ, మండపేట నియోజకవర్గంలోని 223 బూత్‌లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి బి ఎల్ ఏ 2 బూత్ స్థాయి అధికారులతో (బి ఎల్ ఓ లు) సమన్వయం చేసుకుని పూర్తి సహకారం అందించాలని కోరారు. బీజేపీ పార్టీ బలోపేతంతో పాటు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ రాయి వీర్రాజు, బుద్ధవరపు రాజు, ఇందుకూరి వెంకటరాజు, తెల్లకుల శివ ప్రసాద్, ముత్యందేవర మణికంత సాయి, కొత్త కార్తీక్, దోనుమూడి రమణ తదితరులు పాల్గొన్నారు.

# గణిత సార్వభౌమునికి ఆత్మీయ సత్కారం...

### సన్మాన సభలో వక్తల ప్రశంసలు



సామర్లకోట, జూలై 5, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణం [illegible] బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ విశ్రాంత గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రముఖ గణితవధాని తోటకూర సాయిరామకృష్ణ ఆత్మీయ సత్కారం ఆదివారం జరిగింది. దీనిలో ఎంఎల్సి లు, మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్ ఏ లు రాజకీయనాయకులు, పారిశ్రామిక వేత్తలు విద్యా సంస్థల అధినేతలు జిల్లా మండల స్థాయి విద్యా అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొని సాయి రామకృష్ణ ను ఘనంగా సన్మానించారు. వైసీపీ సీనియర్ నేత దవులూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్సి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా విశిష్ట అతిథిగా ఆదిత్యా విద్యాసంస్థల అధినేత మాజీ ఎంఎల్ఏ డా. నల్లమిల్లి శేషారెడ్డి, గౌరవ అతిథులుగా మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎంఎల్ఏ లు పంతం గాంధీ మోహన్, వరుపుల సుబ్బారావు పాల్గొన్నారు. వారి సందేశాలలో ఉపాధ్యాయ వృత్తిలో సాయి రామకృష్ణ సేవలు అనుల్యమైనవిగా కొనియాడారు. సాయి రామకృష్ణ తో తమకు గల స్నేహ బాంధవ్యాల గురించి తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తి లో పదవీ విరమణ చేసినా గణితంలో వారి సేవలు కొనసాగించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్ కు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయ మిత్రులు, బంధువులు విద్యార్థులు, పాల్గొని పూల మాలలు, దుస్సాలువాలతో సాయి రామకృష్ణ గంగాభవాని దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెన్నపు చక్రధర రావు, గంధం నారాయణరావు, ప్రగతి విద్యా సంస్థల అధినేత పూర్ణ చంద్రరావు, చైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు, చేయూత రవి, యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు తోటకూర రవి చక్రవర్తి, పిఆర్టియు ప్రదీప్, ఆపస్ చలపతి, ఎస్టియు సుబ్బరాజు, రామానుజన్ గణిత అకాడమీ అధ్యక్షులు కెవివి సత్యనారాయణ, రేవతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె. కృష్ణ సాయి , ఏపీ మ్యాథ్స్ ఫోరం నాయకులు పి రవి శంకర్, జోగిరెడ్డి, వడ్డీ వెంకటేశ్వర్లు, కాటమ రెడ్డి, కేబి ఆనంద్, టెక్స్ట్ బుక్ రైటర్ జీవిబిఎస్ఎన్ రాజు, జిల్లాలోని డివైఇఓలు, ఎంయిఓ, డిఎస్పి డి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జన సైనికుడు కర్రీ దొరబాబు దరఖాస్తు అందజేత ..



కోరుకొండ జూలై 5 (జి ఎస్ బి వార్త) : జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వేస్తున్న కమిటీలలో భాగంగా రాజానగరం నియోజకవర్గంలో సీనియర్ జనసేన పార్టీ నాయకుడు కర్రి లక్ష్మీనరసింహారావు (కర్రి దొరబాబు)గత 12 సంవత్సరాలుగా జనసేన పార్టీకి చేసిన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ఫోటోలు 100కు పైగా అన్ని జతచేసి ఆదివారం జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ కు జతచేసి అప్లికేషన్ ఇవ్వడం జరిగిందని కర్రీ దొరబాబు తెలిపారు.

# ఎస్ ఎ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభం



అనపర్తి జూన్ 5 (జి ఎస్ బి వార్త) : అనపర్తి లో నూతనంగా నిర్మించిన ఎస్ ఎ ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదివారం ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంత వాసులకు అత్యాధునిక వైద్యం అందించాలనే సదుద్దేశంతో అనపర్తిలో ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు డాక్టర్ కొవ్వూరి సురేందర్ రెడ్డి, డాక్టర్ కొవ్వూరి హేమ శ్రీలక్ష్మి, డాక్టర్ వెలగల సత్యనారాయణరెడ్డి,డాక్టర్ వెలగల మానసరెడ్డి లు తెలియజేశారు. అందరికీ భరోసా ఆప్యాయతతో కూడిన వైద్యాన్ని అందిస్తామని వారు తెలిపారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి, కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి, ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి, షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి , డాక్టర్ కొవ్వూరి రమేష్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త సత్తి బులిస్వామి రెడ్డి,చిన్నపిల్లల వైద్యనిపుణులు నల్లమిల్లి వెంకటరెడ్డి తదితరులు విచ్చేసి ఆసుపత్రిలోని పలు విభాగాలను ప్రారంభించారు.

# ఈ నెల 8 నుంచి సదరం స్లాట్ బుకింగ్స్ ప్రారంభం

గోకవరం జిఎస్బి వార్త : రాష్ట్రంలోని దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందజేయడానికి ప్రభుత్వం దరఖాస్తు ప్రక్రియను ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభించనుంది. ఆగస్టు చివరి దాకా ఇది కొనసాగనుంది. జోనల్ స్థాయిలో స్లాట్ బుక్ చేసుకొనేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. 13వ తేదీ నుంచి ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించనుంది. ఈ మేరకు మీ సేవ లేదా గ్రామ సచివాలయాల్లో సదరం క్యాంపు స్లాట్లు బుక్ చేసుకోవచ్చు.



# ఇద్దనా యల్ ఆయిల్ ఫ్యాక్టరీ విస్తరణని అడ్డుకోండి

### మరోతి శివ గణేష్



శివ గణేష్ మాట్లాడుతూ... అసాగో ఇథైల్ ఆల్కహాల్ పరిశ్రమ యాజమాన్యం ప్రతిరోజు రెండు లక్షల లీటర్ల నుండి 3 లక్షల లీటర్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచుకునే దానికి ప్రభుత్వం వారిని అనుమతి కోరగా నిబంధనలను ప్రకారం జూన్ నెల 13వ తారీఖున ప్రతిగా ప్రకటన ఇవ్వడం జూన్ 14 వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు బాధ్యత గ్రామాల ప్రజలు వారి ఫిర్యాదులను సలహాలను జిల్లా మెజిస్ట్రేట్ వారికి, సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు విన్నవించుకోవచ్చునని అంతిమంగా జులై 14 వ తేదీ న జరగబోయే ప్రజా సేకరణలో ప్రజలందరూ వారి అభిప్రాయాలను వినతులను ఫిర్యాదులను సలహాలను తెలియజేయవచ్చునని పత్రికా ప్రకటనలో తెలియజేయడం జరిగిందనీ, దీనికి సంబంధించి ప్రివెన్షన్ ఆఫ్ పొల్యూషన్ చట్టాల ప్రకారం స్థానిక మండల తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారి సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నోటీసు బోర్డులలో విషయాన్ని బహిరంగపరచవలసిన అవసరం ఉందనీ. కానీ పరిశ్రమ యాజమాన్యం ప్రోద్బలంతో, స్థానిక శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ అండదండలతో అధికారులు వారి విధులను సక్రమంగా ఇప్పటి వరకు నిర్వహించలేదని, మండలంలోని ప్రజలకు ఏ విధమైన సమాచారం అందించకుండా చట్టాలను సంబంధిత అధికారులు అతిక్రమించారని శివ గణేష్ విమర్శించారు. పోలీసుల నిర్బంధానికి సంబంధించి శివ గణేష్ నిరసన వ్యక్తం చేశారు. సాధ్యమైనంత వరకు వివిధ ప్రచారం మధ్యముల ద్వారా వ్యక్తుల ద్వారా పేపర్ ప్రకటనల ద్వారా ప్రజలను అవేర్ చేస్తామని, సంబంధిత జిల్లా మేజిస్ట్రేట్ పొల్యూషన్ కంట్రోల్ పద్ద అధికారులు తదితరులను కలిసి ప్రజల తరపున ప్రజలతో అధికారులకు ఫిర్యాదులు చేస్తామని, ప్రజల తరపున ప్రజల కోసం నిత్యం కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, ప్రజా శ్రేయస్సు ప్రజా ఆరోగ్యం ప్రజా సంక్షేమం ప్రజా సంరక్షణ ప్రజా అభివృద్ధి సామాజిక శ్రేయస్సు సమాజంలో ప్రశాంత వాతావరణ కోసం కాంగ్రెస్ పార్టీగా నిత్యం పోరాడుతూనే ఉంటామని శివ గణేష్ ఉద్ఘాటించారు.

# వైద్య రంగాల అభివృద్ధికి కేంద్రం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

**- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**

**- విద్యార్థుల భవిష్యత్తు కూటమి ప్రభుత్వం పెద్ద పీట**

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- రూ.3.20 కోట్లతో అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



రాజమహేంద్రవరం: స్థానిక అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాలలో నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో రూ. 3.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో నూతన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణం, మినీ ఆడిటోరియం, లిఫ్ట్ ఏర్పాటు, తరగతి గదుల పునరుద్ధరణ, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ, మహిళా విద్యార్థుల కోసం ప్రత్యేక టాయిలెట్ బ్లాక్, సెక్యూరిటీ రూమ్, ప్రహరీ గోడ నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయుష్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కళాశాలలో మౌలిక వసతుల కొరత లేకుండా అన్ని అవసరాలను దశలవారీగా తీర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మహిళల టాయిలెట్ నిర్మాణాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. గతంలో అధ్యాపకుల కొరత కారణంగా కళాశాలకు చెందిన 23 పీజీ సీట్లు రద్దయ్యే పరిస్థితి ఏర్పడినప్పుడు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తన దృష్టికి తీసుకురాగానే వెంటనే కేంద్ర, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించి పీజీ సీట్లను పునరుద్ధరించగలిగామని గుర్తు చేశారు. కళాశాలకు ఎలాంటి సమస్య వచ్చినా కేంద్ర ఆయుష్ శాఖ, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కళాశాలను దేశంలోనే ఆదర్శవంతమైన హోమియోపతి వైద్య విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ. 3.20 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు కళాశాల చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ కార్యక్రమమే నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కళాశాలకు సంబంధించిన ప్రతి సమస్యను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రత్యేక చొరవతో పరిష్కరించారని కొనియాడారు. పీజీ సీట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడిన సమయంలో విద్యార్థులు తనను కలిసి సమస్య వివరించగా, వెంటనే పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ పురందేశ్వరికి సమాచారం అందించానని, ఆమె వెంటనే కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసి, అవసరమైన అండర్‌టేకింగ్ తెప్పించి, పీజీ సీట్లను కాపాడినట్లు గుర్తు చేశారు. అంతటితో ఆగకుండా కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి, నేడు పనులు ప్రారంభమయ్యేలా కృషి చేశారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రచారాల కోసం కాకుండా ఫలితాలు కనిపించేలా చేయడమే ఎంపీ పురందేశ్వరి పని విధానమని పేర్కొంటూ, ఆమె తీసుకొచ్చిన నిధులతో విద్యార్థులకు శాశ్వత ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టుల కేసుల్లో అత్యుత్సాహం వద్దు

(జిఎస్ బి వార్త) : యాంత్రికంగా రిమాండ్ విధించడం సరి కాదు దీనిపై సుప్రీంకోర్టు ఆదేశాలు కచ్చితంగా పాటించాలి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లకు రాష్ట్ర హైకోర్టు ఆదేశం సర్క్యులర్ జారీ చేసిన హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) మెజిస్ట్రేట్లు సుప్రీంకోర్టు ఆదేశాలు తప్పక పాటించాలి చట్టాన్ని ఏ మాత్రం ఉల్లంఘించినా ఉపేక్షించబోము వారు కోర్టు ధిక్కారం కేసు ఎదుర్కోవాల్సి ఉంటుంది ఇంకా వారిపై శాఖాపరమైన చర్య కూడా ఉంటుంది సర్క్యులర్‌లో రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన హెచ్చరిక

అమరావతి: రాష్ట్రంలో ఇటీవల సోషల్ మీడియా పోస్టులు, కామెంట్స్‌కు సంబంధించి నమోదైన కేసులు, అరెస్టులు, రిమాండ్స్‌కు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు సర్క్యులర్ (నెం:8 ఆఫ్ 2025) జారీ చేసింది. సోషల్ మీడియాలో ఒక పోస్ట్ లేదా కామెంట్‌కు సంబంధించి పలు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల్లో.. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులకు సంబంధించి, నిందితులకు యాంత్రికంగా రిమాండ్ వ్యిధించకుండా, కచ్చితంగా సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాలంటూ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) సర్క్యులర్ (ఆర్ఓసీ నెం:99) జారీ చేశారు. సోషల్ మీడియా పోస్టుల కేసుల విచారణలో.. అర్నేష్‌కుమార్ వర్సెస్ బీహార్ (జూలై 2, 2014), ఇమ్రాన్ ప్రతాప్ గధి వర్సెస్ గుజరాత్ (మార్చి 28, 2025) కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, రాష్ట్రంలో కూడా ఆ ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని హైకోర్టు ఆ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో కూడా చాలా యాంత్రికంగా పలువురు మెజిస్ట్రేట్‌లు నిందితులకు రిమాండ్ విధిస్తున్నారని, ఇది ఏ మాత్రం సరికాదని హైకోర్టు తేల్చి చెప్పింది. సోషల్ మీడియా పోస్ట్‌లు, కామెంట్స్‌కు సంబంధించిన కేసుల్లో ఆదేశాలు జారీ చేసే ముందు మెజిస్ట్రేట్‌లు ఎఫ్ఐఆర్‌ను సమగ్రంగా పరిశీలించాలని, కేసు నమోదు చేసే ముందు పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించారా? లేదా? అన్న అంశాన్ని చూడాలని హైకోర్టు నిర్దేశించింది. కాగా, ఈ కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు పోలీసులు ముందుగా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనుమతి తీసుకోవడంతో పాటు, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 173 (3) ప్రకారం ప్రాథమికంగా దర్యాప్తు చేయాలని, దాన్ని 14 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని హైకోర్టు గుర్తు చేసింది. అందుకే సోషల్ మీడియా కేసుల విచారణలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా పాటించాలని, నిందితుడు పదే పదే ఆ పని చేశాడా? బెయిల్ ఇస్తే సాక్ష్యాధారాలు చెరిపేసే ప్రయత్నం చేస్తాడా? నిందితుణ్ని ఇంకా విచారణ కోసం కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం ఉందా? అన్నది సమగ్రంగా, ఒకటికి రెండుసార్లు బేరీజు వేసుకోవాలని హైకోర్టు ఆ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఇవేవీ చేయకుండా, ఏకపక్షంగా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించబోమని తేల్చి చెప్పింది. ఈ విషయంలో మెజిస్ట్రేట్లు ఏ మాత్రం చట్టాన్ని ఉల్లంఘించినా తీవ్రంగా పరిగణిస్తామని, వారు కోర్టు ధిక్కారం కేసు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఇంకా వారిపై శాఖాపరమైన చర్య కూడా ఉంటుందని హైకోర్టు హెచ్చరించింది.

# జూలై 11 వ తేదీన మరోసారి జిల్లా పర్యటన

**గోదావరి మహా పుష్కరాల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

**: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ**

గోదావరి మహా పుష్కరాలు--2027ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో తొలి దశ అభివృద్ధి పనుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా రూ. 580 కోట్ల నిధులను వివిధ పథకాల ద్వారా విడుదల చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్‌లో గోదావరి మహా పుష్కరాల నిర్వహణ, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నగర మౌలిక సదుపాయాలపై ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి. సంపత్ కుమార్, కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘాస్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్ లతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గోదావరి మహా పుష్కరాలు -- 2027 ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వివిధ శాఖల పనుల పురోగతిపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, పుష్కర ఘాట్లు తదితర మౌలిక సదుపాయాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం తొలి దశలో రూ. 580 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అందులో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 150. కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు..సమీక్ష సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా నగరంలో అమలవుతున్న అభివృద్ధి పనులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘాస్వరూప్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన ప్రాధాన్య పనులపై తమ సూచనలు తెలియజేయగా, అన్ని శాఖలు సమన్వయంతో నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డా పి నారాయణ మాట్లాడుతూ, పుష్కరాలకు ముందుగానే సమగ్ర ప్రణాళికతో నగరంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (ఖజఖీ), అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఖ×ణఖీ), యాన్యుటీ మోడల్ తదితర పథకాల ద్వారా తొలి దశలో రూ. 580 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు, అందులో రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జూలై 11 వ తేదీన మరోసారి జిల్లా పర్యటన కు రానున్నట్టు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రాధాన్యతా పనులను గుర్తిస్తే ఈ నెల 11న పరిపాలనా అనుమతులు (సాంక్షన్లు) మంజూరు చేస్తామని తెలిపారు. గోదావరి నది కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, నగరంలో రూ. 140 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా నదీ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఇరిగేషన్, దేవాదాయ, ఆర్ అండ్ బి శాఖలు పుష్కర పనులను వేగవంతం చేస్తున్నాయని తెలిపారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ గోదావరి పుష్కరాలకు అవసరమైన నిధుల సమీకరణలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, దేశం నలుమూలల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అవసరమైతే ముఖ్యమంత్రి సమక్షంలో మరోసారి సమీక్షించి అదనపు నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజమహేంద్రవరం నగరానికి అత్యవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంకు చేరుకున్న మంత్రి పి నారాయణ తో ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష , కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు, ఇతర ప్రజా ప్రతినిధులు సమావేశం అవ్వడం జరిగింది. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకున్న మంత్రి డా. పి. నారాయణకు కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘాస్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు స్వాగతం పలికారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.